కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 14, జూన్ 2026 | 16 పేజీలు





**చీపురు పట్టి ఊడ్చి.... పైపుతో నీళ్లు చల్లి...**

**క్లాస్ రూంను శుభ్రపరిచిన కేంద్ర మంత్రి బండి సంజయ్**

**ఈసారి టెన్త్ విద్యార్థులకు మళ్లీ పరీక్ష ఫీజు చెల్లిస్తానని హామీ**

**టెన్త్ విద్యార్థులందరికీ ఉచితంగా సైకిళ్లు అందిస్తానని ప్రకటన**

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్వచ్ఛ పాఠశాల్ల కార్యకర్తగా మారారు. ప్రధాని నరేంద్ర మోదీ 12 ఏళ్ల పాలనను పురస్కరించుకుని కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలను స్వచ్ఛ పాఠశాల్ల పేరుతో శుభ్రం చేసే పనికి శ్రీకారం చుట్టారు. తన పార్లమెంట్ పరిధిలోని ప్రతి పాఠశాలను పరిశుభ్రంగా ఉంచాలంటూ బండి సంజయ్ ఇచ్చిన పిలుపు మేరకు నియోజకవర్గ వ్యాప్తంగా బీజేపీ కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థలు, స్థానిక ప్రజలంతా కలిసి తమ తమ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలను పరిశుభ్రం చేశారు. సొంతంగా చీపురు తెచ్చుకుని, క్లాత్, మగ్గు, బకెట్ తెచ్చుకుని తరగతి గదులను క్లీన్ చేశారు. అందులో భాగంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ సైతం శనివారం ఉదయం సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కుసుమ రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వచ్చారు.

# మోదీ 12 ఏళ్ల పాలనా స్ఫూర్తితో

2లో



## కాంగ్రెస్ ఫస్ట్ హాఫ్

# పూర్తిగా విఫలం

2లో

**రైతుబంధును మార్చి రాహుల్ బంధు చేశారు!**

**కార్యకర్తలే పార్టీకి అసలైన బలం**

**డిజిటల్ సభ్యత్వ నమోదు ముమ్మరం**

**సిరిసిల్ల సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజం**

సిరిసిల్ల బ్యూరో, వేములవాడ టౌన్, ప్రభాతవార్త : ప్రభాతవార్త : ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ ఫస్ట్ హాఫ్ పాలన పూర్తిగా విఫలమైందని, సినిమా ఫస్ట్ హాఫ్ డిజాస్టర్ అయితే సెకండ్ హాఫ్ పట్ల ఆశలు ఉండవని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు.

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జరిగిన నియోజకవర్గ సమావేశంలో కేటీర్ పాల్గొని డిజిటల్ సభ్యత్వ నమోదుపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ వైఫల్యాలపై కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రైతుబంధును బలహీనపరిచి రాహుల్ బంధుగా మార్చారని రాష్ట్రంలో కరెంట్ కోతలు, ఎరువుల తిప్పలు, పంట కొనుగోలు సంక్షోభాలతో కాంగ్రెస్ మళ్లీ పాత రోజులను తెచ్చిందన్నారు.

### ఇందిరమ్మ చీరల పంపిణీలో

## అధికారుల నిర్లక్ష్యం..

కొత్త వివాదానికి తెరలేపిన మున్సిపల్ సిబ్బంది..

పేదలకు పంచే చీరలపై చిన్న చూపా...,?

చెత్త సేకరించే ఆటోలో చీరల తరలింపు పై పలువురు విమర్శలు..

ఆగ్రహం వ్యక్తం చేస్తున్న మహిళా సంఘాలు..

ఈ ఘటనపై అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించాలి..



2లో





